MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 103 | గురువారం 23 జూలై 2026 | పేజీలు : 4 | వెల : 3/-

# ఏపీలో భూ సమస్యలకు ఫుల్ స్టాప్

ఆ మేరకు రెవెన్యూ వ్యవస్థలో మార్పు

నేతన్నలకు ఏటా రూ. 25 వేలు ఆర్థిక సహాయం

కళ్యాణదుర్గంలో టీడీపీ ఆఫీసు కోసం 50 సెంట్లు కేటాయింపు

మంత్రివర్గ సమావేశంలో పలు నిర్ణయాలకు ఆమోదం

వివరాలు వెల్లడించిన సమాచార శాఖ మంత్రి పార్థసారథి




# పారదర్శకంగా రాష్ట్ర లిటిగేషన్ పాలసీ అమలు

గుజరాత్ తరహాలో ప్రత్యేక పోర్టల్

పర్యవేక్షణకు మానటిరింగ్ సెల్ ఏర్పాటు

ఏపీ లిటిగేషన్ పాలసీపై కేబినెట్ సబ్ కమిటీలో



# ఏపీలోనూ పైలట్ శిక్షణ

కర్నూలు లేదా నాగార్జున సాగర్ ఎయిర్‌పోర్టు వద్ద శిక్షణ

పెట్టుబడుల కోసం ముందుకొచ్చిన నాట్స్ ఏరో స్పేస్ సంస్థ

(అంకుశం, అమరావతి, జూలై 23):



ఆంధ్రప్రదేశ్‌లోనూ పైలట్ శిక్షణ సంస్థ ఏర్పాటు చేసేందుకు నాట్స్ ఏరో స్పేస్ సంస్థ ప్రతినిధులు ముందుకొచ్చారు. ఇందులో భాగంగా ఆ సంస్థ ప్రతినిధి అధిరాజ్ సింగ్ చావ్లా గురువారం రాష్ట్ర సచివాలయంలో పెట్టుబడులు -- మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి వ్యక్తం చేసిన అధిరాజ్ సింగ్ చావ్లా. పైలట్ శిక్షణకు అవసరమైన మౌలిక సదుపాయాలు, శిక్షణ కార్యక్రమాలు, దేశీయ మరియు అంతర్జాతీయ స్థాయి శిక్షణ అవకాశాల్లో అనుభవం ఉన్న ఢిల్లీకి చెందిన నాట్స్ ఏరో స్పేస్ సంస్థ. రాష్ట్రంలోని నాగార్జున సాగర్ ఎయిర్ పోర్టు లేదా కర్నూలు ఎయిర్ పోర్టుల్లో ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటుకు ముందుకు వచ్చారు. వచ్చే 5 ఏళ్లలో దాదాపు రూ. 100 కోట్ల పెట్టుబడితో 100 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపిన సంస్థ. 5 ఏళ్లలో ట్రైనింగ్ ఎయిర్ క్రాఫ్ట్ లు 6 నుంచి 20 కు పెంచేలా ఫ్లైట్ ట్రైనింగ్ సెంటర్ ను అభివద్ధి చేస్తామని మంత్రికి చెప్పిన ప్రతినిధులు. ఈ సంస్థ ఏర్పాటుతో యువతకు ఉపాధి అవకాశాలు, ఏవియేషన్ రంగానికి అవసరమైన నైపుణ్యాలు యువతలో అభివద్ధి చేయవచ్చని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.



# మచ్చా దత్తారెడ్డి సూపర్ బ్యాటింగ్

ప్రకాశం జట్టుపై సిక్సర్ల వర్షం

8 ఎనిమిది సిక్సర్లు 6 ఆరు ఫోర్ లతో45 బంతుల్లో 89 పరుగులు

అండర్ 23 ఇంటర్ జోనల్ క్రికెట్ విజేత ప్రకాశం జిల్లా జట్టు

విజయనగరంలో ముగిసిన అండర్ 23 ఇంటర్ జోనల్ క్రికెట్ పోటీలు

అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి విశాఖపట్నం జూలై 23

అనంతపురం జిల్లాకు చెందిన రంజీ క్రికెటర్ మచ్చా దత్త రెడ్డి మరోసారి రాణించారు ఇప్పటికే రెండు అర్ధ సెంచరీలు సాధించిన మరల మూడో మ్యాచ్లో కూడా సూపర్ బ్యాటింగ్ తో విధ్వంసం సృష్టించారు సెంచరీ మిస్ చేసుకున్నారువిజయనగరంలో జరుగుతున్న అండర్ 23 ఇంటర్ జోనల్ క్రికెట్ పోటీల్లో ప్రకాశం జట్టుపై కేవలం 45 బంతుల్లో 89 పరుగులు సాధించారు 8 సిక్సర్లు ఆరు ఫోర్ లతో ప్రకాశం బౌలర్లపై విరుచుకుపడ్డారు గ్రౌండ్ నలుమూలల సిక్సర్ల వర్షం కురిపించి ఆకట్టుకున్నారు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయనగరంలోని నార్త్ జోన్ అకాడమీ నందు జరుగుతున్న అండర్ 23 ఇంటర్నల్స్ క్రికెట్ పోటీల్లో అనంతపురం జిల్లా జట్టు ప్రకాశం జిల్లా జట్ల మధ్య గురువారం

- మిగతా2లో

THE ANDHRA CRICKET ASSOCIATION
ESTD : 1953

## పారదర్శకంగా రాష్ట్ర లిటిగేషన్ పాలసీ అమలు

**(అంకుశం, అమరావతి, జూలై 23):**

పారదర్శకత, జవాబుదారీతనం కలిగిన రాష్ట్ర లిటిగేషన్ పాలసీ అమలుకు కట్టుబడి ఉన్నామని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ గారు స్పష్టం చేశారు. శాఖల పరిధిలో కోర్టుల్లోకి కేసులను నిరంతర పర్యవేక్షణకు ఓ ప్రత్యేకమైన పద్ధతిని తీసుకురానున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లిటిగేషన్ పాలసీ పై కేబినెట్ సబ్ కమిటీ సమావేశం సచివాలయంలో గురువారం సాయంత్రం జరిగింది. మంత్రులు ఎండీ ఫారుక్, సత్యకుమార్ లతో కలిసి మనోహర్ గారు పాల్గొని, పాలసీకి సంబంధించిన అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా న్యాయ శాఖ అధికారులు ఇటీవల గుజరాత్ రాష్ట్రం గాంధీనగర్, అహ్మదాబాద్ లో పర్యటించి, ఆ రాష్ట్ర లిటిగేషన్ విధానాన్ని పరిశీలించిన అంశాలను కేబినెట్ సబ్ కమిటీ ముందు ఉంచారు. ఎలాంటి విధానాలు పనిచేస్తాయి..? అక్కడున్న పద్ధతులను వివరంగా నివేదిక రూపంలో తెలిపారు. ఈ సందర్భంగా మనోహర్ గారు మాట్లాడుతూ .. గుజరాత్ ఎన్ఐసీ తరహా పోర్టల్ ను రాష్ట్రంలోనూ అభివద్ధి చేసి, ప్రత్యేక మానటరింగ్ సెల్ ఏర్పాటు చేస్తాం. ప్రతి శాఖ పరిధిలోని కేసులను సత్వరంగా పరిష్కరించేలా ప్రతి శాఖకు ప్రత్యేక లైసనింగ్ అధికారితో పాటు, వారిని పర్యవేక్షించే బాధ్యతను నోడల్ అధికారికి అప్పగిస్తాం. 2000 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ లా డిపార్ట్ మెంటు అధికారులు తయారు చేసిన న్యాయ సూచనలను పున:సమీక్షించి, కొత్తగా ప్రస్తుత పరిస్థితికి తగినట్లుగా కొత్త సూచనలు తయారు చేయాలని సూచించారు. దీనివల్ల కేసులకు సత్వర పరిష్కారం లభిస్తుందని మంత్రి వెల్లడించారు.ష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి వ్యక్తం చేసిన అధిరాజ్ సింగ్ చావ్లా. పైలట్ శిక్షణకు అవసరమైన మౌలిక సదుపాయాలు, శిక్షణ కార్యక్రమాలు, దేశీయ మరియు అంతర్జాతీయ స్థాయి శిక్షణ అవకాశాల్లో అనుభవం ఉన్న ఢిల్లీకి చెందిన నాట్స్ ఏరో స్పేస్ సంస్థ. రాష్ట్రంలోని నాగార్జున సాగర్ ఎయిర్ పోర్టు లేదా కర్నూలు ఎయిర్ పోర్టుల్లో ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటుకు ముందుకు వచ్చారు. వచ్చే 5 ఏళ్లలో దాదాపు రూ. 100 కోట్ల పెట్టుబడితో 100 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపిన సంస్థ. 5 ఏళ్లలో ట్రైనింగ్ ఎయిర్ క్రాఫ్ట్ లు 6 నుంచి 20 కు పెంచేలా ఫ్లైట్ ట్రైనింగ్ సెంటర్ ను అభివద్ధి చేస్తామని మంత్రికి చెప్పిన ప్రతినిధులు. ఈ సంస్థ ఏర్పాటుతో యువతకు ఉపాధి అవకాశాలు, ఏవియేషన్ రంగానికి అవసరమైన నైపుణ్యాలు యువతలో అభివద్ధి చేయవచ్చని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ధర్మవరంలో కదం తొక్కిన చేనేత కార్మికులు

**ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాలకు ఆర్థిక సహాయం ఏది? ఎక్కడ?**

**ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి. ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**



**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 23** సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం ధర్మవరం పట్టణంలో చేనేత కార్మికులు కదం తొక్కారు వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో పెద్ద ఎత్తున నేతన్నలు హాజరయ్యారు గతంలో ఎన్నడూ లేని విధంగా భారీగా ప్రజలు ర్యాలీలో పాల్గొనడం రాజకీయ వర్గాల్లో చర్చనీ అంశమైంది కూటమి పాలన అధికారంలోకి వచ్చి

రెండు సంవత్సరాల చంద్రబాబు పరిపాలనలో ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాలకు ఎటువంటి ఆర్థిక సహాయం అందకపోవడం దారుణం అని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎన్డీఏ ప్రభుత్వానికి పరిపాలనకు నిరసనగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వందలాదిమంది చేనేత కార్మికులు, చేనేత నాయకులు, వైయస్సార్సీపీ నియోజకవర్గ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఈ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం నేతన్న విగ్రహం వద్ద వారు నివాళులు అర్పిస్తూ, ఆర్డీవో కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ అడ్మిన్ ఆఫీసర్ ఖతి జూన్ కుప్రా కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ నేతన్న నేస్తం పథకం మూడేళ్ల నిధులు వెంటనే విడుదల చేయాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న మోసాన్ని ప్రజలు గమనిస్తున్నారని వారు తెలిపారు. నేతన్న నేస్తంపై నిర్లక్ష్యం వహించడం సరికాదని తెలిపారు. ఫలితంగా 40 శాతం పెరిగిన ముడి సరుకు (వార్పు, రే శము, జర్రీ) ధరలు పెరగడంతో రోజు కూలి రాకపోవడంతో చేనేత కార్మికులు విధిలేని పరిస్థితిలో అప్పులు చేసి తీవ్ర ఆవేదన చెందుతున్నారని తెలిపారు. వృత్తిని వదులుకోలేక ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి కూలీలుగా మారడం ఎంతవరకు సమంజసమని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నేటి పరిస్థితి చూస్తూ ఉంటే ప్రభుత్వం త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు నేతన్న నేస్తం పథకం పేరు మార్చి ఈ ఏడాది 25వేల రూపాయలు ఒక్కొక్క కుటుంబానికి అందిస్తామని ప్రకటనలకే పరిమితమైందని వారు దుయ్యబట్టారు. తాను 37 రోజులపాటు నిరాహార దీక్షలు చేపట్టడం జరిగిందని వారు గుర్తు చేశారు. చేనేతర సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష హోదాలో తాము అధికారంలోకి వస్తే రాయితీని రెండు వేలకు పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే జగనన్న పుట్టినరోజు కానుకగా చేనేతలకు అందించారని తెలిపారు. అంతేగాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2019కి ముందు ఆత్మహత్య చేసుకున్న 52 చేనేత కుటుంబాలకు జగన్మోహన్రెడ్డి ఐదు లక్షల సహాయాన్ని అందించిన ఘనత వైఎస్ జగన్కే దక్కిందన్నారు. అంతేకాకుండా చేనేతల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు భవిష్యత్తులో కూడా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు, చిగిచెర్ల ప్రభాకర్ రెడ్డి కత్తే పెద్దన్న గోరకాటి పురుషోత్తం రెడ్డి ఎస్ అమీర్ బాష కొత్త పేట చాంద్ భాష చెలిమి రామయ్య రసం పొడి రామకృష్ణ తదితరులు కార్యకర్తలు, మాజీ కౌన్సిలర్లు, వైస్ చైర్మన్లు వేముల జయరామి రెడ్డి, మాసపల్లి సాయి కుమార్ చందమూరి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యపై ముందస్తు చర్యలు తీసుకోండి

## అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అంకుశం న్యూస్,అనంతపురం,జూలై:23:** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధికారులను ఆదేశించారు.ఎల్-నినో నేపథ్యంలో తన క్యాంప్ కార్యాలయంలో ఎంపీడీఓ దివాకర్,ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారి హరితో సమీక్ష నిర్వహించారు. ఎల్-నినో కారణంగా వర్షాలు తక్కువ కురిసే అవకాశం ఉంటుందని ఈ నేపథ్యంలో సాగునీటికే కాకుండా తాగునీటికి కూడా సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉందన్నారు.అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నాలుగు పంచాయతీలకు ఎంత మేర తాగునీరు అవసరం ఉంటుంది రిజర్వాయర్ నుంచి తగినంత నీరు రాకపోతే ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నది ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రానున్న రోజుల్లో ఎలాంటి పరిస్థితులు ఉన్నా..తాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలన్నారు ఇప్పటి నుంచే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎక్కడ ఏ సమస్య ఉన్నా వెంటనే స్పందించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

## మచ్చా దత్తారెడ్డి సూపర్ బ్యాటింగ్

-మొదటిపేజీ తరువాయి

ఉదయం మ్యాచ్ ప్రారంభమైంది బ్యాటింగ్ ఎంచుకున్న అనంతపురం జిల్లా జట్టు 20 ఓవర్లలో 195 పరుగులు సాధించి ఏడు వికెట్లు కోల్పోయింది అందులో ఓపెనర్ రంజీ క్రికెటర్ మచ్చ దత్తారెడ్డి అద్భుత బ్యాటింగ్ ప్రతిభతో 89 పరుగులు సాధించడంతోపాటు రాణించడంతో అనంతపురం జిల్లా జట్టు భారీ స్కోర్ చేసింది మనోజ్ కుమార్ 32 పరుగులు ప్రదీప్ రెడ్డి 22 పరుగులు రేహన్ 28 పరుగులు మల్లికార్జున 12 పరుగులు చేసి అనంతపురం జట్టు భారీ స్కోర్ చేయడానికి దోహదపడ్డారు తర్వాత బ్యాటింగ్ చేసిన ప్రకాశం జిల్లా జట్టు విజయానికి కావలసిన 196 పరుగులు 19.2 ఓవర్లలో సాధించి కేవలం రెండు వికెట్లు కోల్పోయి 8 వికెట్లు తేడాతో అనంతపురం జిల్లా జట్టుపై ప్రకాశం జిల్లా జట్టు ఘన విజయం సాధించింది ఈ విజయంతో మొత్తం ప్రకాశం జిల్లా జట్టు ఐదు మ్యాచ్లలో విజయం సాధించి అండర్ 23 జోనల్ విజేతగా నిలిచింది ప్రకాశం జిల్లా జట్టులోని బ్యాట్స్మెన్లు అభినవ్ 90 పరుగులు సిపి వెంకటేష్ 61 పరుగులు ఆనంద్ జోసెఫ్ 28 పరుగులు సాత్విక్ 19 పరుగులు సాధించి జట్టు విజయానికి కృషి చేశారు అనంతపురం జిల్లా జట్టులోని బౌలర్లు ప్రదీప్ రెడ్డి ప్రమోద్ కుమార్ ఒక్కొక్క వికెట్ తీసుకున్నారు ఈరోజుతో విజయనగరంలో అండర్ 23 ఇంటర్ జోనల్స్ క్రికెట్ పోటీలు ముగిశాయి గత రెండు వారాలుగా విజయనగరం స్టేడియం నందు సీనియర్స్ ఇంటర్ జోనల్ పోటీలు అండర్ 23 ఇంటర్ జోనల్ క్రికెట్ పోటీలు ఆంధ్ర క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఇందులో ప్రతిభ చూపిన వారిని ఆంధ్ర రాష్ట్ర జట్టుకి ఎంపిక చేయడం జరుగుతుందని రాజ్యసభ సభ్యులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు తెలిపారు మొత్తం మ్యాచ్లను సీనియర్ సెలక్షన్ కమిటీ చైర్మన్ కిన్ను సభ్యులు పరిశీలించారు ఒకరోజు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ క్రికెట్ డైరెక్టర్ కళ్యాణ్ కృష్ణ విజయనగరంలో పర్యటించి మ్యాచ్లను పరిశీలించి వెళ్లారు

## ఏపీలో భూ సమస్యలకు ఫుల్ స్టాప్



**(అంకుశం, అమరావతి, జూలై 23):** రాష్ట్రంలో భూ సమస్యలకు ఫుల్ స్టాప్ పెట్టేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో పలు నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సమాచార శాఖ మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. ఆ వివరాలు ఇలా.. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న చేనేత కార్మికులకు వయస్సుతో సంబంధం లేకుండా, వారి వద్ద ఉన్న మగ్గాల సంఖ్యతో నిమిత్తం లేకుండా 'నేతన్నల సేవలో' పేరిట కొత్త పథకం కింద ఒక్కో కుటుంబానికి ఏటా రూ.25 వేలు ఆర్థిక సహాయం అందించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. పుట్టపర్తిలో సమీకత అత్యాధునిక ఏవియేషన్ మరియు ఏరోస్పేస్ మౌలిక సదుపాయాల కేంద్రం ఏర్పాటు లక్ష్యంగా, ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్కు అనుకూలంగా రిజిస్ట్రేషన్ డీడ్ల అమలుకు వీలు కల్పించేందుకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ మేరకు, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్, ప్రశాంతి నిలయం, పుట్టపర్తి వారి విజ్ఞప్తి మేరకు, పుట్టపర్తి విమానాశ్రయం పరిధిలోని పుట్టపర్తి మండలం బ్రహ్మణపల్లి మరియు పుట్టపర్తి గ్రామాల్లో ఉన్న 76.13 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ ప్రయోజనాల దష్ట్యా నిషేధిత ఆస్తుల జాబితా నుంచి తొలగించేందుకు అనుమతి మంజూరు చేయబడింది. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో 0.50 ఎకరాల భూమిని కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయ నిర్మాణం కోసం ఏడాదికి రూ.1,000/-- చొప్పున (66) సంవత్సరాల లీజు ప్రాతిపదికన, (99) సంవత్సరాల వరకు పొడిగించే విధంగా తెలుగుదేశం పార్టీకి దాఖలా పరిచే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అంతకుముందు మీ భూమి--బ్లాక్ చెయిన్ పైలెట్ ప్రాజెక్టును రాష్ట్ర సచివాలయం నుంచి సీఎం వర్చువల్గా ప్రారంభించారు. భూ రికార్డులకు శాశ్వత భద్రత కల్పించేలా బ్లాక్చెయిన్ విధానాన్ని రూపొందించిన రెవెన్యూ శాఖ. ప్రతి ల్యాండ్ పార్సెల్కు ప్రత్యేక డిజిటల్ ఐడీ ఇచ్చి టాంపర్--ప్రూఫ్, సెక్యూరిటీతో లావాదేవీలు జరిగేలా బ్లాక్ చెయిన్ వ్యవస్థ రూపకల్పన. డబుల్ రిజిస్ట్రేషన్ సమస్యలను పూర్తిగా నివారించేలా బ్లాక్ చెయిన్ విధానం. భూ రికార్డులకు సింగిల్ సోర్స్ ఆఫ్ ట్రూత్ గా ఉండేలా మీ భూమి--బ్లాక్ చెయిన్ ప్రాజెక్ట్. రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ల శాఖలను ఒకే వేదిక మీదకు తెచ్చేలా మీ భూమి--బ్లాక్ చెయిన్ ప్రాజెక్ట్. ఆంధ్రప్రదేశ్, బెంగళూరులోని సెంటరాఫ్ ఎక్స్ లైన్స్ ఇన్ బ్లాక్ చెయిన్ టెక్నాలజీ సంస్థలు సంయుక్తంగా హైపర్ లెడ్జర్ ఫ్యాబ్రిక్ టెక్నాలజీతో మీ భూమి--బ్లాక్ చెయిన్ వ్యవస్థ అభివద్ధి.కర్నూలు, చిత్తూరు, బాపట్ల, కష్ణా, తూర్పు గోదావరి, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లోని ఒక్కో మండలంలో ఈ పైలెట్ ప్రాజెక్ట్ అమలు. ఆస్పరి, పెనుమూరు, రేపల్లె, గన్నవరం, కడియం, గుమ్మలక్ష్మీపురం, కొత్తవలస మండలాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు. 89 రీ--సర్వే గ్రామాల్లోని 1,37,763 ల్యాండ్ పార్సెల్ మ్యాప్లు కవర్ చేసేలా మీ భూమి--బ్లాక్ చెయిన్ పైలట్ ప్రాజెక్ట్. మీ భూమి--బ్లాక్ చెయిన్ అమలు జరిగే తీరును వివరించే వీడియోను ప్రజెంట్ చేసిన అధికారులు. భూ రికార్డులు సరిగా లేకపోవడం వల్ల విలువైన భూముల విషయంలో మోసాలు జరుగుతున్నాయి. తెలంగాణతో పోల్చుకుంటే ఏపీలో ల్యాండ్ లిటిగేషన్లు తక్కువే. కానీ గత ప్రభుత్వ విధానం వల్ల ఏపీలోనూ భూ తగాదాలు.. వివాదాలు పెరిగాయి. 22ఏ పేరుతో కక్ష సాధింపులకు పాల్పడ్డార్లు. ప్రక్షాళన, విముక్తి, భద్రత వంటి అంశాలపై దష్టి సారించి భూ సమస్యలను పరిష్కరిస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా సర్వేలు చేపడుతున్నాం.. రికార్డులను ప్రక్షాళన చేస్తున్నాం... పట్టాదార్ పాస్ పుస్తకాలు రాజముద్ర వేసి ఇస్తున్నాం. శెట్టిపల్లి, వట్టిచెరుకూరు, కంగుంది, గుటుపల్లి వంటి గ్రామాల్లో దశాబ్దాలుగా వివాదంలో ఉన్న భూములకు విముక్తి కల్పించాం. ఇప్పుడు ప్రారంభించిన మీ భూమి--బ్లాక్ చెయిన్ వ్యవస్థ ద్వారా భూములకు శాశ్వత భద్రత దక్కుతుంది. భూ రికార్డులకు సంబంధించి ట్యాంపర్ ప్రూఫ్ వ్యవస్థను తెస్తున్నాం.. పటిష్టమైన భద్రత కల్పిస్తున్నాం అని సీఎం వెల్లడించారు.

## తల్లికి వందనం పథకంతో విద్యార్థుల భవిష్యత్తుకు

## బంగారు బాట-మంత్రి వాసంశెట్టి

**విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్న కూటమి ప్రభుత్వం**



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 23:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యా రంగాన్ని ప్రాధాన్యతగా తీసుకుని విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు."తల్లికి వందనం" పథకం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయడం ద్వారా విద్యకు మరింత ప్రోత్సాహం అందిస్తున్నామని మంత్రి సుభాష్ తెలిపారు. ఈ పథకం కింద ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న లక్షలాది మంది విద్యార్థులకు లబ్ధి చేకూరిందన్నారు. రాష్ట్రంలో మొత్తం 67.47 లక్షల మంది విద్యార్థులకు రూ.10,120.78 కోట్ల ఆర్థిక సాయం అందించబడిందని పేర్కొన్నారు. విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు దూరం కాకుండా చూడటమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమన్నారు. గత వైసిపి ప్రభుత్వం అర్హులైన విద్యార్థులకు ఇవ్వకుండా దగా చేసిందని ఈ సందర్భంగా విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో విద్యా రంగంలో నాణ్యత పెంపు, ఆధునిక సదుపాయాల కల్పన, డిజిటల్ విద్యా వ్యవస్థ బలోపేతం వంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన అభ్యాస వాతావరణం కల్పించడం, సాంకేతిక విద్యను ప్రోత్సహించడం ద్వారా విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఉపయోగపడే పౌరుడిగా ఎదగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, వారి అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని మంత్రి స్పష్టం చేశారు.

## నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**జి వి ఎస్ ఎస్ గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే పురుషోత్తమ్**



**అంకుశం న్యూస్ ఉరవకొండ జూలై 13 :** నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని జివిఎస్ఎస్ గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే పురుషోత్తం డిమాండ్ చేశారు.బుధవారం ఉరవకొండలో విలేకరులతో మాట్లాడుతూ లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్ వంటి జాతీయ స్థాయి పరీక్షలో జరిగిన అవకతవకలు కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. నీట్ పేపర్ లీకేజీకి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకొని, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కాక్రోస్ జనతా పార్టీ పిలుపుమేరకు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న విద్యార్థులు,నిరుద్యోగులు, యువతి, యువకులపై ఢిల్లీ పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడం అక్రమంగా నిర్బంధించడం చాలా దారుణమైన విషయమని అదేవిధంగా ఉద్యమాన్ని అణిచివేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.ఇది మానవ హక్కులపై,ప్రజాస్వామ్యం పై దాడి చేయడమే భావిస్తున్నా మన్నారు. ఇప్పటికైనా నీట్ పేపర్ లీకేజ్ బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు అదేవిధంగా 24న లెఫ్ట్ వామపక్షా పార్టీ విద్యార్థి సంఘాలు విద్యాసంస్థలు బందుకు పిలుపునివ్వడం జరిగిందని ఈ యొక్క బందుకు జి వి ఎస్ ఎస్ . గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం సంపూర్ణంగా మద్దతు తెలుపుతుందని ఈ సందర్భంగా గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే పురుషోత్తం తెలిపారు.

## 24 వతేది మెగా పేరెంట్స్ సమావేశం

**ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మతి ఎమ్. వనిత వాణి**



**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 23** ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో శుక్రవారం జూలై 24 వతేది మెగా పేరెంట్స్ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎమ్. వనిత వాణి తెలియజేసారుఈ సమావేశం లో విద్యార్థిని ల తల్లి తండ్రులు పాల్గొని విద్యా వికాసం కోసం తమ తమ విలువైన సలహాలు సూచనలు ఇవ్వాలని ప్రిన్సిపాల్ వనిత వాణి కోరారు ముఖ్యంగా ఈ సమావేశం కు విచ్చేసి విజయవంతం చేయాలని ఆమె పిలుపు నిచ్చారు.

## ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం అంతర్జాల సదస్సుకు ముఖ్య అతిథిగా ఆచార్య రాచపాలెం :

**తెలుగు సాహిత్య విమర్శ "నాడు - నేడు" అంశంపై కీలక ప్రసంగం :**



**అంకుశం ప్రతినిధితిరుపతి, జులై 23 :** ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం నిర్వహిస్తున్న అంతర్జాల సాహిత్య సదస్సుకు ముఖ్యఅతిథిగా కేంద్ర సాహిత్యఅకాడమీ అవార్డుగ్రహీత, ఏపీ అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షులు, సుప్రసిద్ధ సాహితీ విమర్శకులు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి హాజరు కానున్నారు. తెలుగు సాహిత్య విమర్శ "నాడు - నేడు" అనే అంశంపై ఆయన కీలక ప్రసంగం చేస్తారు. భారత కాలమానం ప్రకారం ఆదివారం అర్ధరాత్రి ఒంటిగంటకు ఈ వెబినార్ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. "నెలనెలా తెలుగు వెన్నెల" పేరుతో ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం "సాహిత్య వేదిక" వెబినార్ సదస్సును నిర్వహిస్తోంది. ఈనెల 26వ తేదీ జరిగే 228 వ అంతర్జాల సాహిత్య సదస్సుకు ముఖ్య అతిథిగా ఆచార్య రాచపాలెంను ఆహ్వానించినట్లు సంఘం అధ్యక్షులు మాధవి లోకిరెడ్డి, సమన్వయకర్త దయాకర్ మాడ వెల్లడించారు. మాతృభాషను అభిమానించి, తెలుగు సాహిత్యాన్ని ఆస్వాదించాలని వారు కోరారు.

## రణ్వీర్ సింగ్ 'ప్రళయ్'లో దక్షిణాది బ్యూటీ కళ్యాణి ప్రియదర్శన్ కొత్త జోడీపై పెరిగిన ఆసక్తి

బాలీవుడ్ స్టార్ హీరో రణ్వీర్ సింగ్ నటిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'ప్రళయ్'పై ఇప్పటికే సినీ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. యాక్షన్, ఎమోషన్స్ కలగలిపిన కథతో రూపొందుతున్న ఈ సినిమా గురించి వస్తున్న తాజా వార్త ఇప్పుడు మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్గా దక్షిణాది నటి కళ్యాణి ప్రియదర్శన్ ఎంపికైనట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కళ్యాణి ప్రియదర్శన్ ఇప్పటికే తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో పలు విజయవంతమైన చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు సంపాదించారు. సహజమైన నటన, అందంతో యువతలో ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఏర్పరచుకున్న ఆమెకు ఇప్పుడు బాలీవుడ్లో భారీ అవకాశం దక్కబోతుందనే వార్త చర్చనీయాంశంగా మారింది. రణ్వీర్ సింగ్ వంటి స్టార్ హీరో సరసన నటించే అవకాశం రావడం ఆమె కెరీర్లో కీలక మలుపుగా భావిస్తున్నారు. రణ్వీర్ సింగ్ తన ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్, విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్నారు. అలాంటి హీరోతో కళ్యాణి జోడీ కట్టడం సినిమాపై మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ ఇద్దరి మధ్య కెమిస్ట్రీ ఎలా ఉంటుందో తెలుసుకోవాలని అభిమానులు ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా దక్షిణాది ప్రేక్షకుల్లో కూడా ఈ కాంబినేషన్పై చర్చ మొదలైంది. 'ప్రళయ్' చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. యాక్షన్ సీక్వెన్సులతో పాటు భావోద్వేగాలకు కూడా ప్రాధాన్యత ఇచ్చే కథగా రూపొందుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అంతర్జాతీయ స్థాయి సాంకేతిక ప్రమాణాలతో సినిమాను రూపొందించేందుకు మేకర్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు

## ప్రశాంతతకి మారుపేరుగా ఉండే అనపర్తి భయం గుప్పెట్లో ఉంది-మాజీ ఎంపీ అనురాధ



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 23:** ప్రశాంతతకు పేరు గాంచిన అనపర్తి నియోజకవర్గంలో ప్రతిపక్ష నేతల ఇళ్ళపై దాడులు, బెదిరింపులు, వేధింపులు వంటి ఘటనలకు పాల్పడటం అత్యంత విచారకరమని అమలాపురం మాజీ ఎంపీ చింతా అనురాధ ఆవేదన వ్యక్తంచేశారు.సోమవారం మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి స్వగృహంలో భేటీ అయిన చింతా అనురాధ అనపర్తి నియోజకవర్గంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, అధికార పార్టీ ఆధ్వర్యంలో ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై జరుగుతున్న దాడులు, వేధింపులపై సమగ్రంగా ఆరాతీశారు. రాజకీయ విభేదాల పేరుతో దాడులు, బెదిరింపులు, వేధింపులు జరగడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం అని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ అధికార ప్రతినిధి రామవరం మాజీ ఉప సర్పంచ్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి,పొలమూరు మాజీ ఉప సర్పంచ్ సూరారెడ్డి ఉన్నారు.

## తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ రెడ్డెప్పకి స్వాగతం పలికిన అనంతపురము అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్



**అంకుశం న్యూస్, అనంతపురం,జూలై: 23:** అనంతపురం నగరానికి విచ్చేసిన ఉమ్మడి అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ రెడ్డప్ప శ్రీనివాస్ రెడ్డి కి స్వాగతం పలికిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి ఛాంపియన్‌షిప్ -- 2026 కదిరి నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలకు ఘన ప్రారంభం



**అంకుశం న్యూస్, కదిరి,జూలై:23 :** అమరావతి ఛాంపియన్‌షిప్ -- 2026లో భాగంగా నిర్వహిస్తున్న కదిరి నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను కదిరి పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,యువతలో క్రీడాస్ఫూర్తి,క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో ఇలాంటి క్రీడా పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.క్రీడాకారులు విజయం--పరాజయాలను సమానంగా స్వీకరిస్తూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయిలో కదిరి పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, ఉపాధ్యాయులు, అధికారులు, పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## భూగర్భ వారాహి మాత ఆలయంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి దంపతులు పూజలు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 23:** బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో గుప్త నవరాత్రులు సందర్భంగా భూగర్భ వారాహి మాత ఆలయంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు వారాహి మాతను దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం ఆలయానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికి ప్రత్యేక పూజల అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలతో జీవించాలని సమాజం లో శాంతి సుభిక్షాలు నెలకొల్పాలని భూగర్భ వారాహి మాతను ప్రార్థించినట్టు మాజీ ఎమ్మెల్యే తెలిపారు. గుప్త నవరాత్రుల సందర్భంగా ఆలయంలో ప్రతిరోజు విశేష పూజలు,ప్రత్యేక అలంకరణలు నిర్వహిస్తున్నట్టు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## బాధితురాలకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేసిన కదిరి సీఐ వెంకటేశ్వర్లు



**అంకుశం న్యూస్, కదిరి,జూలై :23:** ప్రగతి నారి సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం దగ్గర పదో రోజు కి చేరుకున్న నిరాహార దీక్షలు అధికారులు ఎవరూ పట్టించుకోకున్న కదిరి పట్టణ సిఐ వెంకటేశ్వర్లు చొరవచూపి టెంపుల్ అధికారులతో చర్చలు జరిపి అలాగే శిబిరం దగ్గరకు వచ్చి దీక్ష చేస్తున్నటువంటి ప్రగతి నారీ సంఘం నాయకులు అలాగే బాధితురాలతో పరిస్థితి అడిగి తెలుసుకుని టెంపుల్ అధికారులను దీక్షా శిబిరం దగ్గరికి పిలిపించి అనసూయమ్మ ఎలిజిబులిటీ ఆమె భర్త దొడ్డప్ప ఉద్యోగం అనసూయమ్మకు ఇవ్వచ్చు ఇవ్వండి అని చెప్పి దీక్ష చేస్తున్నటువంటి బాధితురాలు,నాయకులకు నిమ్మరసం ఇచ్చి విరమింప చేసేలా చేశారు దీక్షలో ఉన్నవారికి సి ఐ వెంకటేశ్వర్లు అనసూయమ్మ,భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ సత్య జిల్లా కార్యదర్శి సుగుణమ్మ,కదిరి నియోజవర్గ కార్యదర్శి శేఖర్, పెద్దింటి నరసమ్మ వాళ్ళకి నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు.ఈ కార్యక్రమంలో భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ పది రోజుల నుండి నిరాహార దీక్షలు చేస్తున్న ఏ ప్రజాప్రతినిధి గాని, అధికారులు గానీ పట్టించుకోలేదు కానీ పట్టణ సి ఐ వెంకటేశ్వర్లు మానవత దృక్పథంతో స్పందించి చొరవ తీసుకొని నిమ్మరసం ఇచ్చి సమస్యను పరిష్కరించినందుకు భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని తెలిపారు.

## అనంతలో సోషల్ మీడియా ప్రతినిధులను నియమించిన పోతుల నాగరాజు



**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 23** అనంతపురం జిల్లాలో రిజర్వేషన్ పరిరక్షణ సమితి పలు నియామకాలను చేపట్టింది రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఉద్యమాలను జనంలోకి తీసుకెళ్లేందుకు సోషల్ మీడియా కమిటీని ఏర్పాటు చేసింది రిజర్వేషన్ల పరిరక్షణ సమితి సోషల్ మీడియా అనంతపురం జిల్లా కన్వీనర్ గా ఈడిగ చరణ్ గౌడ్ ని, యువత జిల్లా కన్వీనర్ గా హేమంత్ యాదవ్ గారిని నియమిస్తూ నియామక పత్రాలను రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డాక్టర్ పోతుల నాగరాజు అందచేశారు. భారత సమాజం కోసం నిజాయితీ గా పని చేసే బాధ్యత యువత తీసుకోవాలని, వాస్తవాలను సమాజం కు తెలిపే బాధ్యత సోషల్ మీడియా తీసుకొని ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పాలకులు అమలు చేసే విదంగాను, సామజిక, ఆర్థిక, రాజకీయ సమ న్యాయం ప్రజలకు జరిగే విదంగా మీరు పని చేయాలని ఈ నియామకం ద్వారా మీ బాధ్యత పెరిగింది అని తెలిపారు.

## అనంతలో శ్రీనివాస్ రెడ్డి పర్యటన

ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 23** అనంతపురం నగరానికి విచ్చేసిన ఉమ్మడి అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ రెడ్డప్పగారి శ్రీనివాస్ రెడ్డికి అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పార్టీ నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్ లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శ్రీనివాస్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. టిడిపి నాయకులు, పార్టీ బలోపేతం, ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సమిష్టిగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీనివాస్ రెడ్డి గారికి హృదయపూర్వక స్వాగతం పలికారు.

## ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపండి

పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి



**అంకుశం న్యూస్,పుట్టపర్తి:జూలై:23:** అదే సమస్యపై అనవసరంగా కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దు.చేయలేని పనులూ ఏమైనా ఉంటే ప్రజలకు నేరుగా చెప్పండి.ఆ పని ఎందుకు చేయలేకపోతున్నామో ప్రధాన కారణం ఇదేనని ఫిర్యాదుదారులకు ఖచ్చితంగా వివరించి చెప్పండి.అధికారులకు సూచించిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి.ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ఒకే సమస్య కోసం ప్రజలను అనవసరంగా కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి అధికారులను ఆదేశించారు.ఏదైనా పని నిబంధనల కారణంగా చేయలేని పరిస్థితి ఉంటే,ఆ విషయాన్ని ప్రజలకు స్పష్టంగా వివరించి, ఎందుకు చేయలేకపోతున్నామో పూర్తి కారణాలను తెలియజేయాలని సూచించారు.గురువారం పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే,సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, పారదర్శకంగా,బాధ్యతాయుతంగా సేవలు అందించాలని అధికారులకు సూచించారు.ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తెలిపారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ జెండా ఆమోద దినోత్సవం వేడుకలు

జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య చిత్రపటానికి ఘన నివాళులు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై:** భారతదేశ ఐక్యత, సార్వభౌమత్వం, స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలకు ప్రతీక మన మువ్వన్నెల జెండా అని, ఇది ప్రతి భారతీయుడిలో స్ఫూర్తి నింపి, బానిస సంకెళ్ల నుండి దేశానికి విముక్తి కల్పించేందుకు సమస్త భారతావనిని ఏకతాటిపైకి తెచ్చిందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తి మండలం రామవరం లో "జాతీయ జెండా ఆమోద దినోత్సవం" సందర్భంగా భారత జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య చిత్రపటానికి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ జుత్తుక సూర్యకుమారి, నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు పోతంశెట్టి సుభాషిణి, మాజీ జెడ్పిటిసి కర్రి శేషారత్నం తదితరులు పాల్గొన్నారు.

## బోయ నాగప్ప మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కే.పార్థసారథి కుమారుడు బి.కే సాయి కళ్యాణ్



**అంకుశం న్యూస్, పెనుకొండ,జూలై :23:** పెనుకొండ నియోజకవర్గం,రొ ద్దం మండలం,పెద్ద కోడి పల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సాగునీటి సంఘం అధ్యక్షులు బోయ నాగప్ప మరణించగా అతని ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన హిందూపురం పార్లమెంటు సభ్యులు బి .కె పార్థసారథి కుమారుడు యువ నాయకుడు బి.కె సాయి కళ్యాణ్,అల్లుడు శశిభూషణ్ పటేల్. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సెంట్రల్ హైస్కూల్లో మరుగుదొడ్లు నిర్మించండి

**ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు వినతి**

**అంకుశం న్యూస్ ఉరవకొండ జూలై 23 :** ఉరవకొండ లోనే ప్రభుత్వ సెంట్రల్ హైస్కూల్లో మరుగుదొడ్లు లేక విద్యార్థిని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నిర్మించాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు గురువారం మండల విద్యాశాఖ అధికారి రమాదేవికి ఎం ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్షులు పృద్విరాజ్,పిఎస్ఎఫ్ఐ. జిల్లా కార్యదర్శి హిరణ్య,ఎంవిఎంఎస్ జిల్లా కార్యదర్శి ధనుంజయ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉరవకొండ మండల కేంద్రంలో ఉన్న సెంట్రల్ హై స్కూల్ లో వాష్ రూమ్, టాయిలెట్స్ లేక విద్యార్థులు ఎంత ఇబ్బంది పడుతున్నారని, ఇంటర్వెల్ టైం లో వాష్ రూమ్ కి వెళ్ళాలంటే రోడ్డు క్రాస్ చేసి వెళ్లే పరిస్థితి ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఆ వెళ్లే టైం లో విద్యార్థులకు ఏమన్నా జరగరానిది జరిగితే ఎవరు



బాధ్యత తీసుకుంటారని, విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడకుండా ఉన్నంత విద్యాశాఖ అధికారులు వీలైనంత తొందరగా విద్యార్థులకు మరుగుదొడ్లు ఏర్పాటు చేయించాలని కోరారు. ఇప్పటికైనా ఈ సమస్యని వీలైనంత త్వరగా విద్యాశాఖ అధికారులు వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు, రిలే నిరాహార దీక్షలు పెద్ద ఎత్తున చేపడుతామన్నారు.

# ప్రతి ఎకరాకు పంట బీమా వర్తించేలా అధికారులు బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలి

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనపై క్షేత్రస్థాయిలో రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించాలి

వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అంకుశం న్యూస్అనంతపురం, జులై 23 :** జిల్లాలో పంటల బీమా క్రింద గుర్తించిన పంటలు సాగు చేసిన ప్రతి ఎకరాకు పంట బీమా వర్తించేలా అధికారులు మరియు బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. గురువారం జిల్లాస్థాయి పర్యవేక్షణ కమిటీ మరియు క్రాప్ ఇన్సూరెన్స్ సమావేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ నిర్వహించారు. – ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 31వ తేదీ వరకు పంట బీమా చేసుకునేందుకు అవకాశం ఉండగా, పూర్తిగా 100 శాతం రైతులకు బీమా వర్తించేలా చూడాలన్నారు. జిల్లాలో ఈనెల 22వ తేదీ వరకు వాతావరణ ఆధారిత బీమా క్రింద 38,416 హెక్టార్లకు సంబంధించి 25,621 మంది రైతులు, దిగుబడి ఆధారిత బీమా కింద 32,514 హెక్టార్లకు సంబంధించి 19,908 మంది రైతులు బీమా నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. పూర్తిస్థాయిలో బీమా చేసేందుకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనపై క్షేత్రస్థాయిలో రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎంతమంది రైతులు రుణాలు తీసుకున్నారు,? ఎంతమంది 'ఆప్ట్–ఔట్' అయ్యారు, ?వేరుశనగ నుండి ఇతర పంటలకు మారిన రైతుల సంఖ్య ఎంత, ?ఈ వివరాలన్నీ ఎల్‌డీఎం మరియు ఫీల్డ్ సిబ్బంది సేకరించి ఈరోజు సాయంత్రంలోగా నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.సాలురెడ్డి మాట్లాడుతూ దిగుబడి ఆధారిత బీమా మరియు వాతావరణ ఆధారిత బీమా రెండింటినీ కలిపి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద పరిగణిస్తారని, ?ఈ బీమా పథకం స్వేచ్ఛాపూరితమైనదని, రైతులు తమకు నచ్చితే వాలంటరీగా పంట బీమా చేయించుకోవచ్చని వివరించారు. ?2024లో ఈ బీమా ప్రారంభించిన మార్గదర్శకాలను కొనసాగిస్తూ, 2025 మరియు 2026 లలో కూడా ఇదే జీవో ప్రకారమే మార్గదర్శకాలను ప్రభుత్వం జారీ చేసిందన్నారు. దిగుబడి ఆధారిత బీమా జనరలి సెంట్రల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఇన్సూరెన్స్ కంపెనీ కింద అములు చేస్తుండగా, కంది, మొక్కజొన్న, వరి, ఆముదము, జొన్న, మిరప పంటలు ఇందులో కవర్ అవుతుండగా, వరి మినహా అన్ని పంటలకు 31 జూలై 2026వ తేదీ చివరి తేదీ అని అన్నారు. వరి పంటకు మాత్రమే ఆగస్టు 15 వ తేదీ వరకు చివరి తేదీ ఉందన్నారు. వాతావరణ ఆధారిత బీమాని అగ్రికల్చర్ క్రాప్ ఇన్సూరెన్స్ కంపెనీ కింద అములు చేస్తుండగా, ఇందులో వేరుశనగ, పత్తి, చీని, దానిమ్మ, టమాటో, అరటి పంటలు కవర్ అవుతాయని, జూలై 31వ తేదీ బీమా నమోదుకు చివరి తేదీ అన్నారు. జిల్లాలో దాదాపు 90 శాతం మంది రైతులు బ్యాంకుల నుంచి పంట రుణాలు తీసుకున్నారని, రుణాలు పొందిన రైతుల వివరాల ప్రకారం బ్యాంకులు నేరుగా పంట బీమా ప్రీమియం మినహాయించి ఇన్సూరెన్స్ కంపెనీలకు జమ చేయాలన్నారు. ?పంట బీమా వద్దనుకునే రుణాలు పొందిన రైతులు, చివరి తేదీకి కనీసం 7 రోజుల ముందే సంబంధిత బ్యాంకుకు వెళ్లి "ఆప్ట్–ఔట్ (రాజో–రాట్)" ఫారమ్ సమర్పించాలన్నారు. ఎల్–నినో వాతావరణ పరిస్థితుల వల్ల వర్షాలు సరిగా పడక, రైతులు వేరుశనగకు బదులుగా కంది మరియు ఇతర ప్రత్యామ్నాయ పంటలను సాగు చేస్తున్నారని, ?బ్యాంకులు గతంలో వేరుశనగ ఆధారంగా రుణాలు ఇచ్చి ఉన్నందున, పంట మార్పిడి చేసుకున్న రైతులు బీమా పొందడంలో కొంత గందరగోళం ఏర్పడిందని, ?రైతులు తమ పంట మార్పిడి వివరాలను బ్యాంకుల్లో అప్‌డేట్ చేయాలి లేదా మీసేవ / సీఎస్‌సీ (జూజ) సెంటర్లలో స్వయంగా బీమా నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ మారుతి శ్రీనివాసులు, ?ఏడీఏలు, మండల వ్యవసాయ, ఉద్యాన, సంబంధిత అధికారులు, బ్యాంకర్లు మరియు, ?పంట భీమా ఏజెన్సీ ప్రతినిధులు, ?సీఎస్‌సీ సెంటర్లు, ఎన్‌ఐసీ టెక్నికల్ సపోర్ట్ టీమ్స్, తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు విద్యకు అన్ని విధాలుగా సహకరిస్తాం

అనంత లోప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు 22 సైకిళ్ల పంపిణీ...

ఏ జీ అనిల్ కుమార్



**అంకుశం న్యూస్అనంతపురం, జూలై 23:** బాలికలు విద్యలో రాణించేందుకు అన్ని విధాలా సహకారం అందిస్తామని ప్రభుత్వ పాఠశాలల్లో పేద పిల్లలకు ఆదుకోవడమే లక్ష్యంగా ఏజీఎస్ ఫౌండేషన్ పని చేస్తుందని ఏజీ అనిల్ కుమార్ అన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న, దూర ప్రాంతాల నుంచి ప్రతిరోజూ నడుచుకుంటూ పాఠశాలకు వచ్చే బాలికలకు చేయూతనిచ్చే లక్ష్యంతో లిడిస్కవర్ అనంతపురంలి మరియు లిఏజీఎస్ ఫౌండేషన్‌లి సంయుక్తంగా లి"వీల్స్ ఆఫ్ హోప్"లి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించింది అనంతపురం జిల్లాలోని అనంతపురం నగరంలో గురువారం లిఅనంతపురం 1వ రోడ్డులోని శారద బాలికల ఉన్నత పాఠశాలలోలి ప్రారంభించి, తొలి విడతగా లి22 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారు.లిఈ సందర్భంగా లిలిడిస్కవర్ అనంతపురం వ్యవస్థాపకులు ఏ.జీ. అనిల్ కుమార్, లిలిఏజీఎస్ ఫౌండేషన్ ప్రతినిధి ఏ.జీ. ప్రమీలమ్మలి మాట్లాడుతూ, గత లి14 సంవత్సరాలుగాలి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రి, నోటుబుక్స్ పంపిణీ వంటి కార్యక్రమాలను లి21 గ్రామాల్లోలి నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. అదే సేవా కార్యక్రమానికి కొనసాగింపుగానే లి"వీల్స్ ఆఫ్ హోప్"లి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమం ద్వారా రానున్న రోజుల్లో లి1,000 మంది ప్రభుత్వ పాఠశాల బాలికలకు ఉచితంగా సైకిళ్లను అందించడమే లక్ష్యంగాలి పెట్టుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో అనేక మంది బాలికలు ప్రతిరోజూ కిలోమీటర్ల మేర నడిచి పాఠశాలకు వెళ్లాల్సి వస్తోందని, రవాణా సౌకర్యాల లేమి కారణంగా కొంతమంది విద్యార్థినులు చదువుకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలకు వెళ్లే దూరం లేదా రవాణా సమస్య కారణంగా ఒక్క బాలిక కూడా తన చదువును మధ్యలో నిలిపివేయకూడదు. ఒక సైకిల్ ఆమెకు కేవలం ప్రయాణ సాధనం మాత్రమే కాదు... అది విద్య వైపు తీసుకెళ్లే ఆశ, ఆత్మవిశ్వాసం, స్వావలంబనకు ప్రతీక. ప్రతి బాలిక తన కలలను సాకారం చేసుకునేలా చేయడమే 'వీల్స్ ఆఫ్ హోప్' లక్ష్యం" అని అన్నారు. ఏ.జీ. ప్రమీలమ్మ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం వల్ల విద్యార్థినుల ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా, పాఠశాల హాజరు శాతం పెరిగి, చదువుపై మరింత ఆసక్తి పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎల్ నినో సవాళ్లను అధిగమించే దిశగా ప్రకృతి వ్యవసాయం

## శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్





**అంకుశం న్యూస్ మడకశిర,జూలై 23:** ప్రకృతి వ్యవసాయం ద్వారా వాతావరణ మార్పులను ఎదుర్కొంటూ, నేల ఆరోగ్యం మరియు నీటి సంరక్షణతో స్థిరమైన ఆదాయం పొందవచ్చని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. మడకశిర డివిజన్‌లోని ఆమిదాలగొంది గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా అమలవుతున్న ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ (ప్రావీణా) కార్యక్రమాలు, ఏ గ్రేడ్ నమూనా క్షేత్రాలు మరియు భూసంరక్షణ పనులను గురువారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. గత మూడేళ్లుగా ప్రావీణా విధానాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న రైతులు రమేష్,లోకేష్, ఓంకారమ్మల పొలాలను కలెక్టర్ సందర్శించారు. జీవవైవిధ్యం, భూసార పరిరక్షణ మరియు వర్షాధార వ్యవసాయంలో రైతులు సాధించిన ఫలితాలను పరిశీలించి వారి కృషిని అభినందించారు.ఎస్సీ రైతులు ఆంజనప్ప,ఓబుళప్ప చేపట్టిన ప్రావీణా విత్తే కార్యక్రమంలో కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ గారు పాల్గొన్నారు . రైతులతో కలిసి విత్తనాలు విత్తడం ద్వారా ప్రకృతి వ్యవసాయంపై తన నిబద్ధతను చాటారు.వాలుగా ఉన్న ఎస్సీ రైతుల భూముల్లో వర్షపు నీటిని నిల్వ చేయడం, నేల కోతను తగ్గించడం మరియు నేలలో తేమను పెంచడం కోసం సిద్ధం చేసిన 'హాఫ్ మూన్ మోడల్' పనులను కలెక్టర్ గారు పరిశీలించారు.రైతు రజని కి చెందిన పత్తి క్షేత్రాన్ని సందర్శించి పంట నాణ్యతను పరిశీలించారు. తక్కువ పెట్టుబడితో మెరుగైన దిగుబడినిచ్చే ప్రకృతి వ్యవసాయ పద్ధతులు రైతుల భవిష్యత్తుకు ఎంతో భరోసానిస్తాయని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ...

"ప్రకృతి వ్యవసాయం నేల ఆరోగ్య పరిరక్షణకే కాకుండా, సాగు ఖర్చులను తగ్గించి, ఎల్ నినో వంటి వాతావరణ మార్పులను మరియు వర్షాభావ పరిస్థితులను తట్టుకునేందుకు రైతులకు ఒక వరంగా నిలుస్తుంది.ప్రావీణా వంటి మోడళ్లను జిల్లాలో మరింత విస్తరించాల్సిన అవసరం ఉంది."జు ఎ ఖా లక్ష్మ నాయక్ నేల స్వభావం, వర్షపు నీటి సమర్థ వినియోగం, పంటల ఎంపిక మరియు ప్రావీణా విధానం ద్వారా చేకూరే ప్రయోజనాలపై సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య, తహసీల్దార్ ముకుందా, సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణమీనన్, సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ నవీన్, మీ రమేష్, వ్యవసాయ అధికారి (ఖా) వీరనరేష్, ఇతర ఖాజచీఖీ సిబ్బంది, స్థానిక రైతులు మరియు స్వయం సహాయక సంఘాల మహిళలు విస్తృతంగా పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో విద్యాభివృద్ధికి తొలి ప్రాధాన్యం-ఎమ్మెల్యే బండారు

ప్రభుత్వ వసతి గృహాల్లో మెరుగైన సౌకర్యాల కల్పనకై లోకేష్ అడుగులు



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 23:** ప్రభుత్వ వసతి గృహాల్లో ఉండి విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల కోసం ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులంతా కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. రావులపాలెంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. గతంలో వసతిగృహాన్ని ఎమ్మెల్యే సందర్శించినప్పుడు ఫ్యాన్లు లేకపోవడం, సీలింగ్ ఊడిపోవడం, మరుగుదొడ్లు సరిగా లేకపోవడం వంటి సమస్యలు నెలకొన్నాయని గుర్తించి వాటినీ ఎమ్మెల్యే ప్రభుత్వ నిధులతో బాగు చేయించారు. మరమ్మత్తుల అనంతరం జరిగిన పనులను పరిశీలించడంతో పాటు నూతనంగా ఏర్పడిన సౌకర్యాల గురించి విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. గతంలో సౌకర్యాలు సరిగ్గా లేవని ప్రస్తుతం అన్ని సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయని వారు ఎమ్మెల్యేకు తెలియజేశారు.ఈ పనులన్నీ చేసిన కాంట్రాక్టర్ సిద్ధంశెట్టి సురేష్ ను శాలువా కప్పి ఎమ్మెల్యే అభినందించారు. విద్యార్థినులకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్రంక్ బాక్సులు, ప్లేట్లు, గ్లాసులు, బ్లాంకెట్లు, స్వెట్టర్లు, టవల్స్ తో కూడిన కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రభుత్వ విద్య నాణ్యంగా మారుతోందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దూరదృష్టితో ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు ప్రైవేటుకు దీటుగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు.

## కదిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్





**అంకుశం న్యూస్,కదిరి,జూలై:23:** ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ కార్యక్రమాన్ని, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన ప్రతి ఒక్క పార్టీ నాయకుడు, కార్యకర్తకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే పూర్తి స్థాయిలో సంసిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కలిసి కట్టుగా పనిచేసి,ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలను తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన గొడ్డలి పార్టీకి ఇక కదిరి నియోజకవర్గంలో స్థానం లేదని పేర్కొన్నారు.కదిరి నియోజకవర్గాన్ని ఎవరూ ఊహించని విధంగా అభివృద్ధి చేస్తున్నామని,రాబోయే రోజుల్లో మరింత వేగంగా అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా నిలబెడతామని అన్నారు.ప్రతిష్ఠాత్మక కదిరి కోనేరు అభివృద్ధి పనులను ఆగస్టు 15 నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు.గతంలో తమ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ముస్లిం మైనార్టీ ఫంక్షన్ హాల్ (షాదీ ఖానా)ను ఇప్పుడు అత్యాధునిక సౌకర్యాలతో సుందరీకరించి,మరింత అందంగా తీర్చిదిద్ది ప్రజల వినియోగానికి అందిస్తామని తెలిపారు.అభివృద్ధే మా లక్ష్యం ప్రజల విశ్వాసమే మా బలం కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు.

## పరిటాల రవీంద్ర సాగునీటి పథకం పనులు

శరవేగంగా సాగుతున్నాయి ఎమ్మెల్యే పరిటాల సునీత...





**అంకుశం న్యూస్, రామగిరి, జూలై : 23** జీడిపల్లి రిజర్వాయర్ నుంచి అప్పర్ పెన్నార్ (పేరూరు) ప్రాజెక్టు వరకు నిర్మిస్తున్న పరిటాల రవీంద్ర సాగునీటి పథకం పనులు శరవేగంగా సాగుతున్నాయి. రామగిరి మండలం దుబ్బార్లపల్లి సమీపంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఈ పనులను పరిశీలించారు. రామగిరి – పేరూరు డబల్ రోడ్డు బ్రిడ్జి కిలోమీటర్ 50.075 వద్ద, ఎగువపల్లి – పేరూరు సోలార్ సింగల్ రోడ్డు కిలోమీటర్ 50.925 వద్ద, మక్కినవారిపల్లి సమీపంలో పేరూరు – గరిమేకలపల్లి డబల్ రోడ్డు కిలోమీటర్ 52.910 వద్ద జరుగుతున్న నూతన బ్రిడ్జిల నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్లు కూడా పాల్గొన్నారు. పనులు ఎంత వరకు వచ్చాయి, నాణ్యత ఎలా ఉందన్న విషయాలను ఎమ్మెల్యే సునీత ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలువ పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఈ ప్రాంతంలో సాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో జీడిపల్లి నుంచి పేరూరు ప్రాజెక్టుకు నీరందించాలని 804కోట్లతో పనులు మొదలు పెట్టామన్నారు. రైతులు కూడా భూములు ఇచ్చారని.. కొంత వరకు పనులు జరిగాయన్నారు. కానీ ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో ఒక్క అడుగు కూడా పని చేయలేదన్నారు. భూమిలిచ్చిన రైతులకు కూడా పరిహారం ఇవ్వలేదన్నారు. భూగర్భజలాలు కూడా పూర్తిగా అడుగంటాయన్నారు. వారు చేసిన పాపం వలనే ఇంత ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. అయితే మళ్లీ అధికారంలోకి రాగానే పనులు పునఃప్రారంభించామన్నారు. ప్రస్తుతం పనులు చాలా వేగంగా జరుగుతున్నాయన్నారు. కాంట్రాక్టర్లు డబ్బు విషయం కూడా లెక్క చేయకుండా పనులు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఏడాది లోగా పనులు పూర్తి చేస్తామని కాంట్రాక్టర్లు చెప్పడం సంతోషంగా ఉందన్నారు. చిన్న చిన్న పనులు పెండింగ్ లో ఉన్నా.. నీరు వచ్చేందుకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పారన్నారు. దీనిపై అనునిత్యం పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు.

## 24న జరిగే దేశ వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి అమర్ యాదవ్...



**అంకుశం న్యూస్, అనంతపురం, జూలై : 23** ఈనెల 24వ తేదీన జరగబోయే దేశవ్యాప్త విద్యా సంస్థల బంద్ ను జిల్లావ్యాప్తంగా విజయవంతం చేయాలని అన్ని విద్యాసంఘాల నేతలకు ఏపీ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ పిలుపునిచ్చారు. దేశ రాజధానిలో విద్యార్థుల పైన లాఠీచార్జీలు, నీట్ ప్రశ్న పత్రం లీకేజీ వ్యవహారాలకు వ్యతిరేకంగా జరగబోయే దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ కు జిల్లాలో ఉన్న ప్రభుత్వ ప్రైవేట్, కార్పొరేట్, విద్యాసంస్థల్లో స్వచ్ఛందంగా ఒకరోజు విద్యాసంస్థలకు సెలవు ప్రకటించి తమకు మద్దతు తెలపాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ కోరారు.

## ఘనంగా బిసివై పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పోరుమమ్మిళ్ల,జులై 23(అంకుశం పత్రిక):** పట్టణంలో బీసీవై పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది. రేగలగడ్డ నారాయణ యాదవ్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బస్ షెల్టర్, చలివేంద్రం ఏర్పాటు చేశారు. ప్రయాణీకుల సౌకర్యార్థం ప్రభుత్వ జూనియర్ కళాశాల గేట్ ప్రక్కన 4 సిమెంట్ బల్లలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిసివై పార్టీ నాయకులు మాట్లాడుతూ... త్వరలో బద్వేల్ నియోజకవర్గంలో మెగా జాబ్ మేళా నిర్వాహిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో బిసివై పార్టీ నాయకులు శివరాపు నరసింహ యాదవ్, పొల్లు మురళి కృష్ణ యాదవ్, రామయ్య యాదవ్, ఉసేనయ్య, గురప్ప, రోశయ్య, సూర్యనారాయణ, రామయ్య, దస్తగిరి, నాగయ్య, రామచంద్రయ్య, సాంబశివయ్య, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.